శుభోదయం
ఆదివారం - 11 - మే - 2025

# భారత్-పాక్ ఉద్రిక్తతలు.. జీ7 దేశాల కీలక పిలుపు

న్యూఢిల్లీ : భారత్, పాకిస్థాన్‌లు అత్యంత సంయమనం పాటించాలని, తక్షణమే సైనిక ఘర్షణను తగ్గించుకుని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రపంచంలోని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఏడు దేశాల కూటమి (జీ7) పిలుపునిచ్చింది. అణుశక్తి కలిగిన ఈ రెండు పొరుగు దేశాల మధ్య సైనిక ఘర్షణ వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, దౌత్యపరమైన చర్చల ద్వారా శాశ్వత పరిష్కారానికి మా మద్దతు ఉంటుందని జీ7 దేశాలు స్పష్టం చేశాయి. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా విదేశాంగ మంత్రులతో పాటు యూరోపియన్ యూనియన్ ఉన్నత ప్రతినిధి ఈ మేరకు ఆదివారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. "ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత్, పాకిస్థాన్‌లు అత్యంత సంయమనం పాటించాలని కోరుతున్నాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సైనికపరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగితే అది ప్రాంతీయ స్థిరత్వానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని జీ7 విదేశాంగ మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరువైపులా ఉన్న పౌరుల భద్రత గురించి మేము తీవ్ర ఆందోళన చెందుతున్నాము" అని వారు తెలిపారు. "తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించాలని, శాంతియుత పరిష్కారం కోసం ఇరు దేశాలు ప్రత్యక్ష చర్చల్లో పాల్గొనాలని మేం పిలుపునిస్తున్నాం" అని వారు తమ ప్రకటనలో వివరించారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దు వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) భద్రతను కట్టుదిట్టం చేసిన దృశ్యాలు ఉద్రిక్త పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే జీ7 దేశాల ప్రకటన వెలువడింది.

## కుదిరితే సాఫ్ట్ కిల్... లేకపోతే హార్డ్ కిల్...!
# పాక్ డ్రోన్లకు చుక్కలు చూపిస్తున్న 'డీ4'

న్యూఢిల్లీ : పశ్చిమ సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ తరచూ ప్రయోగిస్తున్న డ్రోన్ల చొరబాట్లకు భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 'డ్రోన్-డిటెక్ట్, డెటర్ అండ్ డిస్ట్రాయ్' (డి4) వ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకట్ట వేస్తోంది. ఇజ్రాయెల్ తన సరిహద్దుల్లో హమాస్, హౌతీల రాకెట్ దాడులను నిరోధించడానికి వినియోగిస్తున్న ప్రఖ్యాత 'ఐరన్ డోమ్' వ్యవస్థకు ఇది దీటుగా నిలుస్తోంది. ఈ అదృశ్య కవచం, పాకిస్థాన్ వినియోగిస్తున్న టర్కిష్ డ్రోన్లతో సహా అనేక వైమానిక చొరబాట్లను విజయవంతంగా నిర్వీర్యం చేస్తోంది.

డీఆర్‌డీఓ బహుముఖ ప్రజ్ఞ

యాంటీ-డ్రోన్ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేసే క్రమంలో, డీఆర్‌డీఓ వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన కనీసం నాలుగు ప్రయోగశాలలను ఏకతాటిపైకి తెచ్చింది. మానవ రహిత వైమానిక వాహనాలను గుర్తించడం, వర్గీకరించడం మరియు నిర్వీర్యం చేయడం కోసం బహుళ-సెన్సార్ల పరిష్కారాన్ని రూపొందించడమే లక్ష్యంగా ఈ ప్రయత్నం సాగింది. ఫలితంగా, డ్రోన్ ముప్పులను ఎదుర్కోవడానికి డీఆర్‌డీఓ యొక్క స్వదేశీ పరిష్కారమైన డి4 వ్యవస్థ రూపుదిద్దుకుంది. దీనిని ఇప్పటికే త్రివిధ దళాలలో విజయవంతంగా ప్రవేశపెట్టారు.

డి4 వ్యవస్థ పనితీరు:

శత్రువును లక్ష్యంగా చేసుకోవడానికి మరియు వారి రాడార్, వాయు రక్షణ సామర్థ్యాలను అంచనా వేయడానికి డ్రోన్లు తక్కువ ఖర్చుతో కూడిన మార్గం. వీటిని గుంపులుగా పంపడం ద్వారా, భారత్ యొక్క వాయు రక్షణ ఆయుధ నిల్వలను తగ్గించడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. అయితే, డి4 వ్యవస్థలోని నిర్దేశిత శక్తి లేదా లేజర్ ఆయుధాలను నిల్వలు అయిపోతాయనే భయం లేకుండా అనేకసార్లు ఉపయోగించవచ్చు. డి4 వ్యవస్థలో, డ్రోన్లను గుర్తించడం మరియు వర్గీకరించడం కోసం రాడార్, రేడియో ఫ్రీక్వెన్సీ డిటెక్షన్ వ్యవస్థలు మరియు ఎలక్ట్రో-ఆప్టిక్ ఐడెంటిఫికేషన్ వ్యవస్థల నుండి వచ్చే ఇన్‌పుట్‌ల కలయికను ఉపయోగిస్తారు. రేడియో ఫ్రీక్వెన్సీ జామింగ్, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ జామింగ్ మరియు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ స్పూఫింగ్ వంటి పద్ధతుల ద్వారా డ్రోన్లను 'సాఫ్ట్ కిల్' పద్ధతిలో నిర్వీర్యం చేస్తారు. డ్రోన్లు స్వయంప్రతిపత్తి కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు కాబట్టి, వాటి స్థానాన్ని, లక్ష్యాన్ని తెలుసుకోవడానికి జీపీఎస్‌పై ఆధారపడతాయి. భారతీయ డి4 వ్యవస్థ ఈ సిగ్నళ్లను నిరోధించడానికి లేదా డ్రోన్లను తికమకపెట్టి గాలిలోనే నాశనం చేయడానికి సరిపడా అత్యాధునికమైనది. ఒకవేళ 'సాఫ్ట్ కిల్' పద్ధతి విఫలమైతే, శక్తివంతమైన లేజర్లను ఉపయోగించి 'హార్డ్ కిల్' పద్ధతిలో అధిక శక్తి నిర్దేశిత ఆయుధంతో డ్రోన్‌ను కూల్చివేస్తారు. హైదరాబాద్‌లోని డీఆర్‌డీఓ యొక్క ప్రముఖ ప్రయోగశాల, సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్ - సైన్సెస్ దీని అభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది. భారతీయ డి4 వ్యవస్థను వాహనాలపై లేదా స్థిరంగా అమర్చవచ్చు, దీనికి సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఉంటుంది. వాహన ఆధారిత వెర్షన్లను యుద్ధ వాతావరణంలో చురుకుగా ఉపయోగిస్తుండగా, స్థిర యూనిట్లను కీలక సైనిక స్థావరాల వద్ద మోహరించారు. స్థిర డి4 వ్యవస్థ 360-డిగ్రీల కవరేజీని అందిస్తుంది మరియు చిన్న డ్రోన్లను కూడా కూల్చివేయగలదు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి అనుగుణంగా, డి4 వ్యవస్థను దేశంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ తో పాటు అనేక భారతీయ పరిశ్రమల సహకారంతో తయారు చేస్తున్నట్లు డీఆర్‌డీఓ తెలిపింది. వివిధ రకాల డ్రోన్లపై ఈ వ్యవస్థ సమర్థతను హోం మరియు రక్షణ మంత్రిత్వ శాఖల క్రింద ఉన్న పలు భద్రతా సంస్థలు ఆమోదించాయి. కొన్ని ఇతర దేశాల రక్షణ దళాలకు కూడా దీనిని ప్రదర్శించారు.

## భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి
## అమెరికా సంచలన ప్రకటన

న్యూఢిల్లీ : భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఒక కీలకమైన శాంతియుత పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఒప్పందం కుదరడంలో అమెరికా మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య భవిష్యత్ చర్చలకు మార్గం సుగమం చేస్తుందని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. తొలుత, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్' ద్వారా వెల్లడించారు. ఎక్స్ లోనూ ఇదే విషయాన్ని పంచుకున్నారు. "అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, భారత్, పాకిస్థాన్ దేశాలు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించిన ఇరు దేశాలకు అభినందనలు. ఈ విషయంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు!" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా ఈ వార్తను ధృవీకరించారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఆయన తెలిపారు. "పాకిస్థాన్ ఎప్పుడూ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా, ఈ ప్రాంతంలో శాంతి, భద్రతల కోసం కృషి చేసింది!" అని దార్ వ్యాఖ్యానించారు. మరింత స్పష్టతనిస్తూ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ పరిణామంపై ప్రకటన చేశారు. భారత్, పాకిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించడమే కాకుండా, తటస్థ వేదికపై విస్తృత అంశాలపై చర్చలు ప్రారంభించడానికి కూడా సమ్మతించాయని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. గత 48 గంటలుగా తాను, జేడీ వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సహా ఇరు దేశాల ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు రూబియో వెల్లడించారు. "శాంతి మార్గాన్ని ఎంచుకున్న ప్రధానులు మోదీ, షరీఫ్ ల విజ్ఞత, వివేకం, రాజనీతిజ్ఞతను మేము ప్రశంసిస్తున్నాము" అని రూబియో తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఒప్పందం అమలు, తదుపరి పరిణామాలపై ఇరు దేశాల నుంచి అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.

# పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం ..

అమరావతి : పిఠాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన ఎమ్మెల్యే వేతనాన్ని నియోజకవర్గంలోని అనాథ పిల్లల సహాయార్థం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో తనను శాసనసభ్యుడిగా గెలిపించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటం, సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అని పవన్ పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా, నియోజకవర్గ పరిధిలోని తల్లిదండ్రులు లేని పిల్లల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఇస్తున్నట్లు తెలిపారు. తాను పదవిలో ఉన్నంత కాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ పిల్లల సంక్షేమానికి వినియోగిస్తానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు పవన్ కల్యాణ్ తన వేతనం నుంచి ఒక్కొక్కరికి నెలకు రూ. 5 వేల చొప్పున మొత్తం రూ.2 లక్షల 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి పవన్ స్వయంగా సహాయం అందజేశారు. మిగిలిన పది మందికి జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సహాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## మంగళగిరి నియోజకవర్గంలో 'స్త్రీశక్తి' కాంతులు



అమరావతి : ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సొంత నియోజకవర్గం మంగళగిరిలోని వేలాది ఇళ్లలో స్వయం ఉపాధి పసుపు రంగులో కుట్టు మిషన్లు మనకు దర్శనమిస్తాయి. ఇవన్నీ 2022 నుంచి ఇప్పటివరకూ నారా లోకేశ్ తన సొంత నిధులతో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచితంగా అందించినవే. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. అపజయం పాలైనా, తనను ఇంతగా ఆదరించిన ప్రజల మంచి చెడ్డలు చూడటం తన బాధ్యతగా భావించారు. తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే వారికి చేయూతను అందించేందుకు వివిధ వర్గాల సంక్షేమానికి ఏడు పథకాలు రూపొందించి, పకడ్బందీగా అమలు చేశారు. చేనేతలు, స్వర్ణకారులు, మహిళలు, చిరువ్యాపారుల స్వయం ఉపాధికి తన సొంత నిధులతో పరికరాలు, సామాగ్రి, పెట్టుబడిగా అందజేశారు. తల్లి భువనేశ్వరి ఆశీస్సులు, భార్య బ్రాహ్మిణి ప్రోత్సాహంతో స్త్రీశక్తి పథకానికి రూపకల్పన చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో కుల, మతాలకు అతీతంగా ఆసక్తి గల మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సు, టైలరింగ్ శిక్షణకు ఉద్దేశించిన స్త్రీశక్తి పథకానికి శ్రీకారం చుట్టారు. మొత్తం నియోజకవర్గంలో ఇప్పటివరకూ 3,508 మందికి శిక్షణ పూర్తిచేసుకోగా, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశారు. వీరంతా ఇప్పుడు టైలరింగ్ షాపులు, ఇళ్లల్లోనూ టైలరింగ్ ద్వారా ఉపాధి పొందుతున్నారు. మూడేళ్లుగా విజయవంతంగా నడుస్తున్న స్త్రీశక్తి పథకానికి ఖర్చు అయిన ప్రతీ రూపాయి నారా లోకేశ్ తన జేబులోంచి వెచ్చించడం గమనార్హం.

# నీ అబద్ధం తాత్కాలికం... మా నిజం శాశ్వతం

మొదటి పేజి తరువాయి

ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. "జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను. మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022 జూన్20 ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచ్ లలో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ .

# పాకిస్థాన్‌కు షాక్.. కీలక నిర్ణయం దిశగా భారత్?

పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. భవిష్యత్తులో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్‌పై ఎలాంటి దాడికి పాల్పడినా, దానిని పూర్తిస్థాయి యుద్ధ చర్యగా పరిగణించి, తదనుగుణంగా ప్రతిస్పందిస్తామనే దిశగా కేంద్రం అత్యంత కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సరికొత్త నిబంధనలను రూపొందించినట్లు సమాచారం. గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో ఉత్తర భారతదేశంలోని పలు సైనిక స్థావరాలు, పౌర నివాసిత ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, భారత పటిష్టమైన వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను పూర్తిగా అడ్డుకోగలిగింది. రెండు వారాల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ సంబంధిత ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన క్రూయిజ్ క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

## హైదరాబాద్‌లో భద్రత కట్టుదిట్టం...
## డ్రోన్లు, బాణసంచాపై నిషేధం

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తూ పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగాన్ని నిషేధించగా, జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో బాణసంచా కాల్చడంపై ఆంక్షలు విధించారు. ఈ మేరకు సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్లు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు.

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 10 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్లు, గాలిలో ఎగిరే ఇతర వస్తువుల వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ప్రకటించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని, జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. విమానాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, భద్రతాపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలో బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకించి బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చరాదని ఆయన ఆదేశించారు. బాణసంచా పేలుళ్ల వల్ల వచ్చే ఆకస్మిక పెద్ద శబ్దాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందని, కొన్నిసార్లు ఇలాంటి శబ్దాలను ఉగ్రవాద కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం కూడా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పౌరులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి బాణసంచా కాల్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా హెచ్చరించారు.

# వాయుసేన పిలిస్తే యుద్ధంలో పాల్గొంటా!

హైదరాబాద్, : పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకోవడమే పాకిస్థాన్‌తో సమస్యకు శాశ్వత పరిష్కారమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. భారత్‌తో యుద్ధం జరిగితే పాకిస్థాన్ పతనం ఖాయమని పేర్కొన్నారు. భారత త్రివిధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్య సాహసాలు అద్భుతమని కొనియాడారు. ఒకవేళ పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం మొదలై.. తన అవసరం ఉందని వాయుసేన భావించి పిలిస్తే తప్పకుండా వెళ్లి యుద్ధంలో పాల్గొంటానని తెలిపారు. భారత రక్షణ శాఖలో మిగ్ 21, 23 యుద్ధ విమానాలు నడిపిన అనుభవం తనకు ఉందని చెప్పారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మతం అడిగి, ఐడీ కార్డులు చూసి మరీ కుటుంబసభ్యుల ముందే కాల్చి చంపడం అమానవీయ చర్య. ప్రపంచమంతా దీన్ని ముక్తకంఠంతో ఖండించింది. త్రివిధ దళాలు 'ఆపరేషన్ సిందూర్'తో తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసి పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాయి. భారత రఫేల్ యుద్ధ విమానాన్ని కూల్చేశామని పాకిస్థాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌లోని పలు ప్రాంతాలపై పాకిస్థాన్ చేసిన దాడులను మన ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు మూడు డ్రోన్లను కూల్చివేసింది. వ్యక్తిగతంగా నేను యుద్ధం రావాలని కోరుకోవడం లేదు. అయితే ఉగ్రవాదులను మాత్రం అంతమొందించాల్సిందే. సాధారణ పౌరులకు నష్టం చేయొద్దు. నేను 20 ఏళ్ల వయసులోనే భారతదేశ రక్షణ విభాగంలో పని చేశాను' అని ఉత్తమ్ తెలిపారు.

హెలికాప్టర్‌లో షోకు కోసం తిరగడం లేదు

మంత్రులు హెలికాప్టర్‌లో తిరిగేది ప్రజల పనులు తొందరగా పూర్తి చేయడానికే తప్ప షోకు కోసం కాదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంత్రుల హెలికాప్టర్ పర్యటనల గురించి ప్రతిపక్ష పార్టీల ఆరోపణలపై ఆయన స్పందించారు. 'హెలికాప్టర్‌లో ప్రయాణిస్తే గంటకు 300 లీటర్ల ఇంధనం ఖర్చవుతుంది. తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షల వ్యయమవుతుంది. ఒక్కో కార్యక్రమానికి మేము ముగ్గురు లేదా నలుగురు మంత్రులం వెళ్తాం. అదే రోడ్డు మార్గంలో వెళితే.. పోలీసులు, అధికారులు, కాన్వాయి ఖర్చులన్నీ అంతకు మించి అవుతాయి. సమయం కూడా చాలా పడుతుంది. హెలికాప్టర్ గత ప్రభుత్వమే లీజుకు తీసుకుంది. మాకు అదనపు ఖర్చు కేవలం ఇంధనం మాత్రమే. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు రివ్యూకి వెళ్లి సగం రోజులో పూర్తి చేశా. రోడ్డు మార్గంలో వెళ్లి చేయాలంటే నాలుగు రోజులు పడుతుంది. ఇవన్నీ తెలుసుకోకుండా కడుపుమంటతో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి' అని ఉత్తమ్ మండిపడ్డారు.

## భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ...
# అధికారంగా ప్రకటించిన భారత్



న్యూఢిల్లీ : భారతదేశం మరియు పాకిస్థాన్ మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. ఈ మేరకు పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ఈ మధ్యాహ్నం భారత డీజీఎంఓతో ఫోన్‌లో సంభాషించారని, ఈ సంభాషణలోనే ఇరుపక్షాలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన బృందం సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య "సంపూర్ణ మరియు తక్షణ కాల్పుల విరమణ"కు మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే న్యూఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడటం గమనార్హం. పంజాబ్ నుంచి సామిరా హుస్సేన్ అందించిన సమాచారం ప్రకారం, ఈ కాల్పుల విరమణ ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు మే 12వ తేదీన మరోసారి చర్చలు జరపనున్నారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. ఈ చర్చల్లో సరిహద్దుల్లో శాంతిభద్రతల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ కాల్పుల విరమణ నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక ముందడుగుగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# తెలంగాణను షైనా ప్లస్‌గా తీర్చిదిద్దుతున్నాం

మొదటి పేజి తరువాయి

గుజరాత్ మోడల్‌కు కాలం చెల్లింది. అది నరేంద్రమోదీ మోడల్ వాట్సప్ యూనివర్సిటీ. అందులో ప్రచారానికే పెద్దపీట వేస్తారు. పనులు చేసి అభివృద్ధిని కళ్ల ముందు నిలపడమే మా మోడల్. కేంద్రం కూడా దీన్ని అనుసరించాల్సిందే. గత ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తెలంగాణ అభివృద్ధికి తమవంతు కృషిచేశారు. ఇప్పుడు నా వంతుగా ప్రయత్నిస్తున్నా. తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధిని సాధించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం.

లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించాలని కుట్ర

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలన్నీ తీవ్రంగా నష్టపోతాయి. ఇప్పుడున్న సీట్ల నిష్పత్తి ప్రాతిపదికన చేసినా మాకు నష్టమే. లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యాన్ని కనిష్ఠానికి తగ్గించాలని కేంద్రం చూస్తోంది. ఒక వ్యక్తి, ఒక పార్టీ శాశ్వతంగా దేశాన్ని పాలించాలన్నది వారి ఆలోచన. దేశ ఆర్థిక వ్యవస్థకు ఏ రాష్ట్రమైతే ఊతమిస్తుందో... ఆ స్థాయిలో దానికి సీట్లను కేటాయించాలి. ఆ లెక్కన దక్షిణాదికి 33% సీట్లను ప్రత్యేకించాలి. అప్పుడే లోక్‌సభలో మా గళం వినిపిస్తుంది. కేసీఆర్ నేతృత్వంలోని భారాస పార్టీ కూడా ఇదే ఆలోచనతో చెన్నై సమావేశానికి హాజరైంది. ముందుగా అన్ని రాజకీయ పార్టీలను ఈ అంశంపై కేంద్రం చర్చకు పిలిచి, ఏ ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన చేస్తారనేది చర్చించాలి.

సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించే గణన

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... కులగణన చేపడతామని రాహుల్‌గాంధీ పాదయాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు. అందుకే తెలంగాణలో కులగణన చేపట్టాం. నిజానికి మేం చేసింది... సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, కుల సర్వే. సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించడానికి ఇది దోహదపడుతుంది. అగ్రవర్గాల్లోని పేదలకు ఈడబ్ల్యూఎస్ కోటా వర్తింపజేయడానికి సైతం ఉపయోగపడుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే తెలంగాణలోనే తొలుత అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించాం. ఈ మేరకు కసరత్తు చేసి శాసనసభలో బిల్లును ఆమోదించాం.

ఒకే గొడుగు కిందకు విద్య

గ్రామీణం నుంచి వచ్చిన నాకు కులం ప్రభావం ఏమిటో బాగా తెలుసు. అందుకే అన్ని కులాలకు సమానమైన విద్యావకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యను అందించనున్నాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.250 కోట్ల వ్యయంతో ఒకటి నెలకొల్పనున్నాం. కేంద్ర ప్రభుత్వం ఈ తరహా విప్లవాత్మక చర్యలకు ముందుకు రావాలి.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి వస్తే ఆ కుటుంబ స్థితిగతులు మారతాయనే ఆలోచనతో తెలంగాణలో అమలుచేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. మేం 25,35,364 మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. ఏడాదికి రూ.12 వేల రైతుభరోసా ఇస్తున్నాం. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నాం. 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్నాం. తద్వారా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి ఈ ఏడాది సాధ్యమైంది. స్వయం సహాయ సంఘాలకు సౌర విద్యుత్ ప్రాజెక్టులు అప్పగించాం. వారికి వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులనిచ్చాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించాం" అని వివరించారు.

## సైన్యానికి దేశం అండగా ఉండాలి.. కిషన్ రెడ్డి పిలుపు



హైదరాబాద్: భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు. భారత సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైనికులకు తగిన శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశ ప్రజలు సైతం సైనికుల రక్షణకు ఇదే విధంగా తమ ఇష్ట దైవాలను ప్రార్థించాలని కోరారు.

## కల్లి తండాకు వెళ్లి వీర జవాన్ కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్

అమరావతి : జమ్మూకశ్మీర్ లో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందిన సంగతి తెలిసిందే. మురళి మృతిపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈనెల 13న జగన్ కల్లి తండాకు వెళ్లనున్నారు. ఇప్పటికే మురళి కుటుంబ సభ్యులను జగన్ ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. మురళీ నాయక్ అగ్నివీర్ పథకం కింద మూడేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. నాసిక్ లో శిక్షణ పొంది అసోంలో పని చేశారు. పాకిస్థాన్ తో యుద్ధం నేపథ్యంలో జమ్మూకశ్మీర్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ బలగాలను అడ్డుకునే ప్రయత్నంలో ఆయన వీర మరణం పొందారు. మురళి మృతి పట్ల అన్ని పార్టీల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

## అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు... పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ : ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి, భారత్‌పై దాని దుందుడుకు చర్యల నేపథ్యంలో ఒవైసీ శనివారం ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, "పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా ఒక బిచ్చగాడి దేశంగా మారింది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల రుణం కోరడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. "గత 75 ఏళ్లుగా ఏం చేశారు, ఈ దుస్థితికి రావడానికి కారణం ఎవరు? అయినా దురదృష్టవశాత్తూ ఐఎంఎఫ్ వారికి రుణం ఇస్తోంది. ఇది అంతర్జాతీయ ద్రవ్య నిధి కాదు, అంతర్జాతీయ మిలిటెంట్ ఫండ్" అని ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మన భూభాగం, మన సైనికులు, మన ప్రజలపై దాడులు జరుగుతున్నా అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాలు దీనికి ఎలా అంగీకరిస్తున్నాయి?" అని ఆయన ప్రశ్నించారు. పాకిస్థాన్ అంతర్గత వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "దేశాన్ని పాలించడం చేతకాదు, ఆర్థిక వ్యవస్థను నడపడం తెలియదు. ఇస్లాం గురించి మాట్లాడటం తప్ప వాళ్ల దగ్గర ఏమీ లేదు. భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికే ఈ వ్యూహాలు పన్నుతున్నారు" అని విమర్శించారు. శత్రువుల దాడులను మన సైనికులు ధైర్యంగా తిప్పికొడుతున్నారని ప్రశంసించిన ఒవైసీ, "శ్రీనగర్ వరకు డ్రోన్లు వస్తున్నాయి. మన సైనికులు ఎంత ధైర్యంతో వాటిని ఎదుర్కొంటున్నారో ఊహించలేం. సరిహద్దు ప్రజలు కూడా ధైర్యంగా నిలబడుతున్నారు'' అని అన్నారు. ఈ సమయంలో రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి దేశం కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అణు సామర్థ్యం ప్రపంచానికి ప్రమాదకరమని, దాన్ని నిరాయుధీకరించాలని ప్రపంచ దేశాలను కోరారు. "ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలపై దాడి చేసేంత నీచస్థాయికి దిగజారారు. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి ధైర్యంగా, ఐక్యంగా స్పందించాలి. వారి పతనం ఎంతో దూరంలో లేదు" అని ఒవైసీ పేర్కొన్నారు. దేశ సైన్యానికి అండగా నిలవాలని జాతీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మోదీ గారూ, పాకిస్థాన్‌ను ప్రపంచ పటంలో
# లేకుండా చేయండి: మాజీ మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్థాన్‌ను ప్రపంచ పటం నుంచే తొలగించాలని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ సైనికులకు సంఘీభావం తెలిపే కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠంలో భారత సైన్యానికి మద్దతుగా ఆపరేషన్ సిందూర్ పేరిట సంఘీభావ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "పాకిస్థాన్‌తో మనం ఇప్పటికీ బాధలు పడుతూనే ఉన్నాం. వాళ్లు ఉగ్రవాదులను పోషిస్తున్నారు" అని మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి, "మోదీజీ, పాకిస్థాన్‌ను లేపేయండి. పాకిస్థాన్‌ను ముక్కలు ముక్కలు చేసి ప్రపంచ మ్యాప్‌లో లేకుండా చేయండి. మనకు స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయింది. కానీ అదే పాక్‌తో ఎప్పటికీ ఇబ్బందులు పడుతున్నాం" అన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని ప్రజలకు మల్లారెడ్డి పిలుపునిచ్చారు. "మనం సరిహద్దుల్లో పోరాటం చేయలేకపోవచ్చు, కానీ మన సైనికుల కోసం కనీసం రక్తదానం చేయడానికైనా సిద్ధంగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ రావు, మల్లారెడ్డి, వివేకానంద త్రివర్ణ పతాకాలను చేతబట్టి సైన్యానికి మద్దతుగా నినాదాలు చేశారు.

శుభోదయం
ఆదివారం -11-మే-2025

## యుద్ధంలో వీర మరణం పొందిన మురళి నాయక్ కి నివాళ్లు అర్పిస్తూ....
## గన్నవరంలో జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన కొవత్తుల ర్యాలీ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : కశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు రేఖలో కాల్పులకు తెగబడిన పాక్ సైనికులను భారత ఆర్మీ తిప్పికొడుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ యువ జవాన్ మురళి నాయక్ వీరమరణంపొందాడు.ఆయన ఐదుగురు శత్రువులను హతమార్చిమరీ ప్రాణం వదిలిన వీరునికి జోహార్లు హార్పిస్తూ కోవత్తుల ర్యాలీనీ ఈ రోజు గన్నవరంలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ ఈ వార్త తెలిసినప్పటి నుండి దేశవ్యాప్తంగా భారతీయులు విషాదంలో మునిగిపోయారు. అంటూ జై జవాన్ అంటూ నినదించారు.అందిన సమాచారం ప్రకారం ఆపరేషన్ సిందూర్ లో ఉగ్ర మూకల స్థావరాలను భారత సైన్యం మట్టుబెట్టిన స్థితిలో పాక్ సైన్యం ఉక్రోశంతో పూంచ్ జిల్లాలోని ఎల్ ఓసీలో కాల్పులకు తెగబడింది. సుమారు 15 మంది పౌరులను పొట్టన పెట్టుకుంది. ఇక పాక్ సైనికులకు తగిన బుద్ధి చెప్పటానికి భారత ఆర్మీ కూడా కాల్పులు చేపట్టింది. ఈ కాల్పుల్లో ఎఫ్టీ రెజిమెంట్ లాన్స్ నాయక్ దినేష్ కుమార్ నేలకొరిగారు. శుక్రవారం ఈ కాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల్లో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన కల్లి తండాకు చెందిన మురళి నాయక్ ( 25) వీరమరణం పొందారు.ఈ వీర జవాన్ చిత్రపటానికి హాజరైన అందరు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ గన్నవరం ఎంపీటీసీ తిరివిది రవి,అన్నవరపు జయలక్ష్మి, అన్నవరపు రజిత, ,వి పద్మ, రజిని, వైష్టవి, మెరిమ్మ, నాగమణి, థెరిసా, శిరి,గ్లోరీ,తదితరులు పాల్గొన్నారు.

## అడోనయ్ హెూమియోపతి
## హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) :హనుమాన్ జంక్షన్,ఏలూరు రోడ్ , గణపతి కాంప్లెక్స్ నందు అడోనయ్ హెూమియోపతి హాస్పటల్ వారి ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం మార్కెట్ కమిటీ చైర్మన్, జనసేన నాయకులు గరికిపాటి శివ శంకర్.ఈ కార్యక్రమంలో బాపులపాడు ఉప సర్పంచ్ దుట్ట శివనారాయణ , స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, టిడిపి నాయకులు వరిగంజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి : సిఐటియు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్లను వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను తెలిపారు. పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. సమ్మెలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొవాలని కోరారు. సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు, మల్లంపల్లి లలిత కుమారి, రమణ, మరియదాసు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే పల్లె ప్రాంతాలుఅభివృద్ధి సాధ్యం



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాజంపేట నియోజకవర్గ పరిధిలోని సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరాపేట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్లకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. చమర్తి రాక సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం తోపాటు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతి పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పల్లె కూడా అభివృద్ధి చెందలేదని, ఒక తట్టడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన వైసీపీ పై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రమంతా అభివృద్ధి బాటలో నడుస్తుందని, కూటమి అంటే అభివృద్ధి అని అభివృద్ధి అంటే కూటమి అని ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, సాదక్ భాష, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, నిత్యపూజ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పుత్త బాబు, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, సుబ్బరాయుడు యాదవ్, బొడ్డే వెంకటరమణ నాయుడు, రాసాల కదిరయ్య, వీరనాల రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రామయ్య, గిరియం నరసింహులు, శివరామకృష్ణ, పుత్త విజయ్, హరి, మురళి, భాకరాపేట యూత్, కాడే రెడ్డయ్య నాయుడు, ఎర్రనాగు శ్రీనివాసులు నాయుడు, కాడే నరేంద్ర భూపతి నాయుడు, చల్లా పుల్లయ్య నాయుడు, చంద్రబాబు, భాస్కర్ నాయుడు, నరేష్ నాయుడు, చరణ్ తేజ్ నాయుడు, కలకడ శంకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే గ్రామసభలు: యార్లగడ్డ
# ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించండి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గన్నవరం నియోజకవర్గంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మండల కేంద్రమైన బాపులపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజల సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలను వెంకట్రావ్ కు ప్రజల విన్నవించగా నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఎం.ఎస్.కే రహదారి నుంచి రంగయ్య అప్పారావుపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పునర్నిర్మాణ పనులు గత డిసెంబర్లో ప్రారంభించగా మార్చి నెలాఖరులోగా పూర్తి కావలసి ఉండగా పనులు నత్తనడకన సాగుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికుల ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఇదే గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించి 25 సంవత్సరాలు దాటినప్పటికీ ఆ భవనం



నిరుపయోగంగా మారిందని దానిలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఐదు గ్రామాల ముంపుకు కారణమవుతున్న చేపల చెరువు తవ్వకాన్ని నిలిపివేయాలని కోరారు. బాపులపాడు లోని వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కనే 100 మీటర్ల సీసీ రోడ్ నిర్మాణం కోసం స్థానికులు విజ్ఞప్తి చేయగా తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యార్లగడ్డ కు అర్జీ లు అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పరంగా గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని పునరుద్ఘాటించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా గన్నవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని మరో రెండేళ్లలో మలవల్లి పారిశ్రామిక వాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని భరోసా ఇచ్చారు. మల్లవల్లి గేమ్ చెంజర్ కానుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గన్నవరం దశ, దిశ మారుస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పరంగా బాపులపాడు రూపురేఖలు మారిపోతాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసాం. బాపులపాడు మండలంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములన్నీ పార్టీలకు అతీతంగా స్వాధీనం చేసుకోండి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వారం లో నివేదిక ఇవ్వండి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా తన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ముందుగా బాపులపాడు ఎస్సి కాలనీలో, ఇందిరానగర్ లోను నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు, తహసీల్దార్ రామకృష్ణ, జనసేన నియోజకవర్గ కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, గూడవల్లి నరసయ్య, ముల్పూరి సాయికళ్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, దుట్టా శివన్నారాయణ, గుండపనేని ఉమప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, చిన్నాల చిన్నా, అట్లూరి శ్రీను, గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కనులపండువగా
## పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమ్మల కల్యాణం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): మండలంలోని పశర్లపాడు గ్రామంలోని బ్రహ్మంగారి గుడిలో గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ క్రతువు వేడుకలు శనివారం కనులపండువగా నిర్వహించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా గ్రామ విశ్వకర్మల ఆధ్వర్యంలో, గ్రామస్తుల సహాయ సహకారాలతో కాలజ్ఞాని, పురోగామి సంఘసంస్కర్త, భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానంతో మహిమాన్వితుడైన వీర బ్రహ్మంను భక్తులు భక్తి శ్రద్ధలతో పూజించి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. గుడిలో పూజారి లక్ష్మీనారాయణాచారి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతం, నామ సంకీర్తన, అభిషేకం, మధ్యాహ్నం గోవిందస్వామి ధర్మపత్ని వీరపాపమాంబ ఆరాధన, సాయంత్రం పురాణ కాలక్షేపం, కలశోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారి కళ్యాణోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు. ఈ ఆధ్యాత్మిక సంబరం వేడుకల్లో భాగంగా విద్యుత్ ప్రభలు ఏర్పాటుతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ
## కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామంలో నూతన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.గోస్పాడు ప్రజలను ఆ దేవుడు చల్లగా చూడాలని నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపే విధంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు నంద్యాల నియోజకవర్గం పై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , వీరసింహారెడ్డి , వీరారెడ్డి , తేలపురి సర్పంచ్ సుధామణి , కాంట్రాక్టర్ రవి , పెద్ద ఓబుల్ పతి , మద్దిలేటి , మనోహర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొట్లూరులో బహుళ ప్రయోజన
## గోదామును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : ధర్మవరం రూరల్ ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన బహుళ ప్రయోజన గోదామును శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడింది. ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ, ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుంది. రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన వేదికగా మారుతుంది అని తెలిపారు. అంతేకాకుండా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా రైతుల సాధికారతకు, రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో, అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలానగర్ సి.ఐ టి.నరసింహ రాజు కి
## శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే 09: ప్రజల చేత మన్ననలు పొంది శభాష్ అనిపించుకున్న ఉత్తమ పోలీసు అధికారిగా బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు ను కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు. సి అధ్యక్షులు కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ 10 మంది పోలీసు అధికారుల్లో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహరాజు గారు ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మాత్రం బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.నరసింహ రాజు మొదటి స్థానంలో నిలిచారు. మూడు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న పోలీసు స్టేషన్ అధికారుల గురించి వచ్చిన పనితీరును, ఫీడ్ బ్యాక్ లను గత ఎనిమిది నెలల కాలంలో బాలానగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ టి.నరసింహ రాజు ప్రజల నుండి ఉత్తమమైన మన్ననలు పొందడంలో మొట్టమొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో హెచ్.ఎ.డ.భ్యు యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ బాబు, వైసెప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ధర్మవరం ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య, దేశ రక్షణ కోసం త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు. ఈ సంక్షోభ సమయంలో మన దేశ ప్రధానమంత్రి గౌరవనీయ నరేంద్ర మోదీ సంఘీభావంగా మరియు త్రివిధ దళాలకు విజయము చేకూరాలని, దేశ ప్రజలు హాని చెందకూడదని ఆకాంక్షిస్తూ, ధర్మవరం పట్టణంలోని ప్రాచీనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ధర్మవరం అభివృద్ధికి కంకణబద్ధులైన మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ , జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి పాల్గొన్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మరథోత్సవంలో భాగంగా, మంత్రివర్యులు మరియు చిలకం మధుసూదన్ రెడ్డి భక్తులతో కలిసి మడుగు తేరును భక్తిపూర్వకంగా లాగారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని దేశ హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రివర్యులకు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు ప్రజలతో మమేకమయ్యారు. ఉత్సవ ప్రాంగణం భక్తుల సందడి, స్వామివారి నామస్మరణతో ఉల్లాసభరితంగా మారింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ శాంతి సందేశం పంపే దేశం. కానీ దేశానికి కీడు చేస్తే మన సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. మోదీ నాయకత్వంలో భారత్ విజయం సాధించటం ఖాయం అని మనము అంత ఐక్యంగా ఉండి, త్రివిధ దళాలకు మద్దతుగా నిలవాలి. స్వామివారి ఆశీస్సులతో దేశ ప్రజలకు శాంతి, సుభిక్షం చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డీవో మహేష్, డీఎస్పీ హేమంత్ కుమార్, కమిటీ చైర్మన్ సి.ఎన్.బి జగదీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, అంబటి సతీష్, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, చంద్రమౌళి, వీరనారప్ప, కావేటి మల్లికార్జున, చిన్న లింగమయ్య, పోతులయ్య, గంగాధర, కుంచేపు నారప్ప, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ,భక్తవత్సల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీకి అన్నివిధాలా అండగా ఉంటాం : మంత్రి సత్యకుమార్ యాదవ్





ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): అనంతపురం పేదప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ , మంత్రి పయ్యావుల కేశవ్ తో కలసి అనంతపురంలో ఆర్‌డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డీటీ సంస్థ గత కొన్నేళ్లుగా అందిస్తున్న సేవలపై విశదంగా చర్చించారు. కరువు, పేదరికం ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల సాధికారత, ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సేవలు కొనసాగుతుండడం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి రాసిన లేఖ విషయాన్ని గుర్తుచేశారు. ఆ లేఖలో ఎఫ్‌సీఆర్ఏ (ఎఫ్,సి,ఆర్ ఏ)రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం ఆర్‌డీటీ సంస్థకు మద్దతుగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఆర్‌డీటీ సంస్థను "ప్రైయర్ అప్రూవల్ కేటగిరీ" నుంచి తొలగించాల్సిన అవసరాన్ని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల కొరకు అవసరమైన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి త్వరితగతిన పంపించాలని మాంచో ఫెర్రర్ ని మంత్రులు కోరారు. ప్రజాసంక్షేమానికి ఉపయోగపడే పనులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు.

## గిరిజన బిడ్డ వీర జవాన్ మురళి నాయక్ కి ఘన నివాళులు



ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో"నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆర్ మధు నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత భారతదేశం పాకిస్తాన్ జరుగుతున్న "సింధూర్ యుద్ధంలో" యావత్ భారత దేశ ప్రజలను కాపాడ్డానికి "గిరిజన బిడ్డ మురళి నాయక్" తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసి "భారతదేశ ఆత్మగౌరవాన్ని" నిలబెట్టారు. అందులో భాగంగా మురళి నాయక్ మరణం ఎప్పటికీ వృధా కాదు యావత్ భారతదేశం అంతటా కూడా మీ యొక్క ఆశయాలను కచ్చితంగా నెరవేరుస్తాం. యావత్ భారత దేశ మీ యొక్క ధైర్య సాహసాలను భారతదేశం గర్వించదగ్గ విషయం ప్రతి ఒక్కరూ దేశ పౌరులు మీయొక్క అడుగుజాడల్లో భారతదేశం కోసం పాటుపడుతామని గిరిజనుల తరఫున మీకు హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘన నివాళులు ఈ కార్యక్రమంలో మల్లయ్య పల్లి తాండ ప్రజలు గిరిజనులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ జేఏసీ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు...




ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"(శుభోదయం న్యూస్): అనంతపురం, అమరావతి ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జేఏసీ) అధ్యక్షులు మరియు రాష్ట్ర రెవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, శనివారం అనంతపురంలో పర్యటించిన గౌరవనీయ ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సత్యకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు పరిపాలనా సవాళ్లపై సవివరంగా చర్చించారు. ముఖ్యాంశాలుగా ఉద్యోగుల భద్రత, పదోన్నతులు, సేవా నిబంధనల సరళీకరణ, వృత్తిపరమైన శిక్షణా అవకాశాలు మరియు క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిని మంత్రి కి వినిపించారు. గౌరవ మంత్రి శ్రీ సత్యకుమార్ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కట్టుబడి ఉన్నాయని తెలిపారు. లేవనెత్తిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా వీటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ, మంత్రి స్పందన మాకు ఆశాజనకంగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వారి నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోంది, మా ప్రతిపాదనలు త్వరలోనే అమలవుతాయని నమ్మకముంది, అని తెలిపారు.

## ముక్కంటిని దర్శించుకున్న మాడుగుల ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం విశాఖపట్టణం జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధకారులు, టీడీపీ యువనాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసంపై అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి




శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం రావిళ్ళవారికండ్రిగ,ఎండి పుత్తూరు గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, మాట్లాడుతూ కిషోర్ వికాసం బాలికలకు యుక్త వయసులో వచ్చే మార్పుల గురించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి యుక్త వయసు బాలికలు మంచి ఐరన్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రగతి సంస్థ సామాజిక కార్యకర్త సుమలత మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి ఫోక్సో యాక్ట్ గురించి తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు అంకమ్మ, విమలాకుమారి, విజయ కమలమ్మ, పద్మిని, ఆశా వర్కర్లు హెల్త్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం ధనలక్ష్మి, ఎమ్మెస్ కి ఇంద్రాణి, హాజరవ్వడం జరిగింది.

## జవాన్ మురళి నాయక్ చేసిన సేవలు మారువలేనివి



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): భారత వీర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు మరువలేని వని పలువురు కొనియాడారు. మండల కేంద్రమైన పుల్లల చెరువులో సిపిఐ నాయకులు గురునాథం ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కల్లి తండాకు చెందిన మురళి నాయక్ భారత్ పాకిస్థాన్ కు జరిగిన యుద్ధం లో ప్రాణాలొడ్డాడని వారన్నారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల ను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారత దేశం జిందాబాద్,జోహార్ అమరవీరులకు నినాదాలు మిన్నుముట్టాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎన్నికల రాములు, కొర్లకుంట జానకి రఘు, పయ్యావుల ప్రసాద్, ఉప్పల హనుమంతరావు, కే ఇదమ్మ, చిర్లంచర్ల సుబ్బారావు గోపవరపు బాల రామాంజనేయులు, లింగంగుంట్ల ప్రసాద్, కాయ కాకుల ఎల్లయ్య, కొత్త వెంకటేశ్వర్లు, బలిగొడుగు కృష్ణమూర్తి, మేడికొండ లక్ష్మణ, గ్రామస్థులు జై జవాన్ అంటూ నివాళులర్పించారు.

## నాటు సారా తయారీకి అడ్డుకట్ట వేస్తా ఎక్సైజ్ సీ.ఐ లావణ్య



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ సీఐ లావణ్య నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది ఎర్పేడు మండలం బత్తినయ్య కాలనీ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన



నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గ్రామాలలో నందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగినది. గ్రామమునందు గ్రామాధికారులు ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటు సారాయి గురించి వాటి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను, సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వాసుదేవ చౌదరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి లావణ్య ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి,సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్,సర్పంచ్, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మందగిరి శనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ) : మండల పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారి పక్కన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మందగిరి శనేశ్వర స్వామి ఆలయంలో ఆలయ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి సిద్ధవటం వైఎస్ఆర్సిపిమండల మాజీ ఇన్చార్జి మేడ మధుసూదన్ రెడ్డి. పూజా కార్యక్రమాలలం పాల్గొని మండల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శనేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శని త్రయోదశి రావడంతో భక్తులందరూ తెల్లవారుజామునుండే ఆలయంలో స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. అనంతరం ఆలయ నిర్వహకులు సుబ్రహ్మణ్యంస్వామి భక్తులందరికీ స్వామి వారిప్రసాదములను పంపిణీ చేశారు. స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండి నూరేళ్లు వర్ధిల్లాలని ఏ కుల రాజేశ్వరి రెడ్డి పూజలు చేశారు.

## ఖాదర్ బంగ్లా, మాచుపల్లి పెన్నా కాజ్వే నిర్మాణానికి కృషి చేస్తాం

### టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజు




సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): గత వైసీపీ పాలనలో రాష్ట్ర ఖజానా వెంటిలేటర్ పై పెట్టి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వంపై అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మండిపడ్డారు. మండలంలోని భాకరాపేట గ్రామంలో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం కింద రూ. 5,లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జగన్మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమనన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలన అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గంలో భూకబ్జాలు ప్రజా ప్రతినిధులే ఎక్కువగా చేశారని నిరుపేదలకు దక్కవలసిన భూమిని బడా నేతలు భూకబ్జాలుచేశారన్నారు. అలాంటి వారిని కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరిని వదిలిపెట్టే సమస్య లేదన్నారు. భూ కబ్జాలు చేసి భూ వ్యాపారం చేసుకుంటున్నారని వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు భూ అన్యాక్రాంతం చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలకు ఇళ్ల పట్టాలకు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. సిద్ధవటం ప్రధాన రహదారి రోడ్లు విస్తరణ పనులు త్వరలో చేపడతామన్నారు. ఖాదర్ బంగ్లా జ్యోతి పెన్నా నదిపై వంతెన నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది అన్నారు. జరగబోయే మహానాడులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్య తీసుకెళ్తానన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దేనని జగన్మోహన్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు టిడిపి అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి టిడిపి యువనేత ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి,మాజీ జెడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్ మాజీ మండల టిడిపి కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు,నిత్య పూజ కోన మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, పుత్త బాబు తదితర మండల టిడిపి నేతలు అధికారులు పాల్గొన్నారు.

## కడప చెన్నై హైవే పై వాహనాల తనిఖీ

సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల ఎస్సై మహమ్మద్ రఫీ..మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం మండల ఎస్సై మహమ్మద్ రఫీ విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా వాహనదారులకు లైసెన్సు కామా హెల్మెట్ వాహన పత్రములు లేకపోయిన వారికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను హరించాలన్నారు అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చి ప్రయాణించాలని వారికి తెలిపారు.ఆయన వెంట సిద్ధవటం పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీమూర్తి స్వామి ఆశీర్వాదాలు తీసుకున్న యాంకర్ శ్రీముఖి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట గ్రామంలో సుప్రసిద్ధులైన శ్రీమూర్తి స్వామి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారు. ఆయనను పలువురు ప్రముఖులు కలిసి ఆశీర్వాదాలు అందుకుంటారు. ఇందులో భాగంగా ప్రముఖ టీవీ యాంకర్ శ్రీముఖి జన్మదినం సందర్భంగా మొదటగా ఆయన వద్ద ఆశీర్వాదాలు తీసుకునీ అనంతరం ఆమె తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానంతరం వెళ్లారు.

# : మహిళ అదృశ్యం




శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం పెద్ద సింగమల గ్రామానికి చెందిన పి.శ్యామలాదేవి వయసు 69 సంవత్సరాలు రెండు రోజుల క్రితం నుంచి కనిపించడం లేదు.కావున ఈమె గురించి మీకు ఏదైనా సమాచారం తెలిసిన యెడల శ్రీకాళహస్తి రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు 9440900008 పై సెల్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

సిద్ధపటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి జే ఎం ఏ కాలేజ్ ఎదురుగా వెలసిన శ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామివారికి కలిశ స్థాపన పూజలు వైభవంగా నిర్వహించామని వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రతాప్ శర్మ, తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూస్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, యాగశాల, నవగ్రహ నరసింహ జపం ,దీక్ష హోమం, అభిషేకం తీర్థ ప్రసాదాలు వంటి పూజలు నిర్వహించారు సాయంత్రం అంకురార్పణ, దీక్ష హోమం, నవగ్రహ జపం, తీర్థ ప్రసాదాలు వినియోగం వంటి పూజ కార్యక్రమం నిర్వహించారు భక్తులు స్వామి వారి దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి ప్రసాదాలు స్వీకరించారు.

## వీరమరణం పొందిన జవాన్ నాయక్

ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెంపట్టణంలోని



టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ మంత్రు నాయక్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు..

## జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): పాకిస్థాన్ శత్రు మూకలతో పోరాడి వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి చెన్నంపల్లి గ్రామంలో టిడిపి మండల నాయకులు రాజేంద్ర గౌడ్, మా భాష, స్థానిక ప్రజలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు రెండు నిమిషాలు మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు రాజేంద్ర గౌడ్, మా భాష లు మాట్లాడుతూ దేశం కోసం పాకిస్తాన్ శత్రు సైనికులతో పోరాడి వీరమరణం పొందిన మురళి నాయక్ దేశానికి గర్వకారణమని అన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు అని అన్నారు. పాకిస్తాన్ సరిహద్దుల్లో పోరాడుతూ తమ ప్రాణాలను అంకితం చేయడం ఎంత గొప్పదో అట్టి సైనికుడి సేవలను ఎప్పటికీ గుర్తించాలి అని తెలిపారు. జగన్ మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జయచంద్ర గౌడు, తిమ్మప్ప గౌడు, ఉరుకుందు, రామాంజనేయులు, రామయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా
## ఆది లక్ష్మి సమేత యోగ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ డక్కిలి మండలం తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేంబులూరు పంచాయతీ పెద్దకోన లో జరుగుతున్న శ్రీ ఆది లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామి శనివారం గరుడ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దకొనలోని అలంకార మండపంలో గరుడవాహనాన్ని వివిధ రకాల పుష్పలతో అలంకరించి అందులో యోగ నరసింహస్వామి, ఆదిలక్ష్మి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి,ప్రత్యేకంగా అలంకరించి మేళాతాళాలు,వేదమంత్రాలు,వేద పారాయణం అర్చకులు చదువుతుండగా శ్రీవారు గరుడ వాహనంలో పెద్దకోన లో విహరిస్తూ దర్శనం ఇచ్చారు భక్తులు కాయకర్పూరం సమర్పించుకొని మొక్కులు చెలించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన దాత కీర్తిశేషులు వేపమాను నరసింహులు సతీమణి చెంచమ్మ సర్పంచ్ డి వడ్డిపల్లి కుమారులు వేపమాన యువరాజు రాములు ఆలయ ధర్మకర్తలు విజయ్ కుమార్ ,సుబ్బారావు ఆలయ అర్చకులు గుడ్డలు ప్రభాకర్ శర్మ అండ్ సన్స్ పాయాసం గోపాలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి ఆర్థిక చేయూత



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, మే 10 (శుభోదయం న్యూస్) :భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఐదు మంది పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చి వీర మరణం పొందిన సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ అగ్నివీర్ మురళి నాయక్ కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన రియల్ఎస్టేట్ వ్యాపారి పాలెం సుధాకర్ రూ.1లక్ష ఆర్థిక చేయూత అందజేశారు.శనివారం ఆయన కుటుంబ సభ్యులతో కలసి జవాన్ మురళి నాయక్ స్వగ్రామానికి చేరుకుని మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత సేవలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఐదు మంది ముష్కరులను హతమార్చి చివరికి భరతమాత ఒడిలోకి చేరిన అగ్ని వీర జవాన్ మురళి నాయక్ వీరమరణం యావత్ దేశాన్ని వేధిస్తోందన్నారు.దేశ రక్షణలో భాగంగా చిందించిన ప్రతి రక్తపుబొట్టు భరతమాత గౌరవానికి పునాదిగా నిలుస్తుందన్నారు.అనంతరం వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు.

## వైఎస్ఆర్సిపి హిందూపురం నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు శ్యాం ప్రసాద్ రెడ్డికి బైకు ప్రమాదం



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) : మండల పరిధిలోని లేపాక్షిలో శ్యామ్ తన సొంత గృహానికి వెళ్లి పరామర్శించిన హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ శ్రీమతి దీపిక ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు , కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ,కో ఆప్షన్ నెంబర్ బషీర్, మాజీ ఎంపీటీసీ చలపతి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మాధవరెడ్డి, శివప్ప,ఈడిగ శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహులు తన్వీర్ అన్సర్ ఆదినారాయణ సాహెబ్ చందు ముద్దులేటి అక్బర్, ముత్తుజ వేణు తదితరులు పాల్గొన్నారు.

## వీరపనేనిగూడెంలో 46.90 ఎకరాల్లో
## యం.ఎస్.యం.ఈ పార్క్ను ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఉద్యోగాలు వెతకడం కాదు ఉద్యోగాలు సృష్టించే వారిగా ప్రతిఒక్కరూ ఆలోచించాలిగన్నవరం ఎదగాలి ఆంధ్ర రాష్ట్రం వెలగాలి మన యువత ఆత్మనిర్భరంగా నిలవాలి!ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారుగన్నవరం మండలం, వీరపనేనిగూడెం గ్రామంలో ఈ రోజు సాయంత్రం 46.90 ఎకరాల్లో ఏర్పాటుచేసిన యం.ఎస్.యం.ఈ పార్క్ ను ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ మాట్లాడుతూ వీరపనేనిగూడెం గ్రామంలో ఈ రోజు 46.90 ఎకరాల్లో ఏర్పాటుచేసిన యం.ఎస్.యం.ఈ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నాకు గర్వకారణం అని అన్నారు. ఇది కేవలం ఓ పార్క్ ప్రారంభం కాదని, ఇది గన్నవరం భవిష్యత్తుకి బలమైన బీజం అని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త"కార్యక్రమంలో భాగంగా మన గన్నవరం మండలానికి వచ్చిన ఈ పార్క్ మనందరం కలలు కనే పారిశ్రామిక ప్రగతికి మొదటి మెట్టు అని అన్నారు. 46.90 ఎకరాల్లో ఏర్పడుతున్న ఈ పార్క్ యువత ఉపాధికి కేంద్రబిందువవుతుందనీ, యువత ఆత్మనిర్భరతకు మార్గం చూపుతుందనీ తెలిపారు. ఈ పార్క్ రూపంలో మన గన్నవరం నియోజకవర్గం పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలవబోతోందని అన్నారు.స్వంత గ్రామాల్లోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి, మన పిల్లలకు అక్కడే ఉద్యోగాలు కల్పించడం ద్వారా మన భూములకే విలువ పెరుగుతుందని, మన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పార్క్ విజయవంతం కావడం మనందరి బాధ్యతనీ తెలిపారు. ప్రభుత్వానికి, కి, స్థానిక అధికారులకి, మరియు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇక్కడే చదివి, ఇక్కడే ఉద్యోగం చేసుకుని, మన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనుకునే యువత గర్వపడేలా చేస్తానని ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీనీ గుర్తు చేసుకున్నారు. గన్నవరం పేరు వినగానే పారిశ్రామిక వృద్ధి గుర్తుకొచ్చేలా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్ కు జోహార్లు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):కడిదేల కట్ట స్వామి యాదవ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులుదేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం,గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ వీర సైనికుడు అమరుడై ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా కట్ట స్వామి యాదవ్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తెలుగు ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు అని అన్నారు భారత ఆర్మీ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని వేడుకుంటున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేము తెలుగువారికే గర్వకారణం యుద్ధభూమిలో ఒరిగిన మురళీనాయక్ ,రక్తం.భరతమాత నుదిటన అద్దిన కస్తూరి తిలకం భరతమాత ఒడిలో యుద్ధం చేస్తూ ఒరిగిన మన తెలుగు వీర సైనికుడికి జోహార్లు .??

## మాల మహానాడు ఆధ్వర్యంలో మురళి నాయక్ కి ఘన నివాళి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వీర జవాన్ మురళి నాయక్ భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు మామిండ్ల రత్నయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి మాల మహానాడు జిల్లా నాయకులు నీలం నరేందర్ రాపోలు పవన్ కుమార్ మాల మహానాడు మండల కార్యదర్శి కాశమల్ల శేఖర్ వల్లమల్ల రత్నయ్య బోడ విజయ్ కుమార్ కట్ట సురేష్ బందెల బిక్షం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు బిస్కెట్ల పంపిణీ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మైదానంలో 10 వ రోజు కొనసాగుతుంది కావున గ్రామీణ బాల బాలికలకు వాలీబాల్, ఖో ఖో వంటి ఆటలను ఆడిపించడం జరుగుతుంది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు శనివారం దాత హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, నాగేల్లివలి, పబ్బు స్వామి గౌడ్, మైసొల్లశ్రీకాంత్, ఎడవెల్లి అనిల్, మైసొల్ల శంకర్, బాలరాజ్, గాడిపల్లి అశోక్,హై స్కూల్ క్యాంపు పిడి స్వామి రాజ్, క్యాంపు ఇన్చార్జ్ పోలేపాకసాయికుమార్,మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని విమర్శించే హక్కు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదు



**కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

చౌటుప్పల్, మే 10,(శుభోదయం న్యూస్): నిరంతరం మునుగోడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు నడుస్తూ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని అభివృద్ధి చేస్తూ, రోడ్లు, డ్రైనేజీ, గవర్నమెంట్ హస్పెటల్స్, ప్రభుత్వ పాఠశాలల లో ప్రధాన సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి కి పరిష్కార మార్గాలు చూపిస్తూ ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా నిరంతరం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదు తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు నియోజకవర్గ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని నాయకుడువు, మా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించేది ఈరోజు పార్టీలకు అతీతంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా సహాయం చేసే నాయకుడు ఉన్నాడంటే అది మా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,మీ చిల్లర రాజకీయాలు మానుకోండి లేకపోతే ప్రజలే మీకు బుద్ధి చెపుతారు అని కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ఘనంగా పివి రావు 73 వ జయంతి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వలిగొండ పట్టణ కేంద్రంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు 73వ జయంతి ఘనంగా అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు మామిండ్ల రత్నయ్య మాట్లాడుతూ మాలల అభ్యున్నత కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి మాలల కోసం పోరాడిన మహనీయుడు పివి రావు అలాంటి నాయకున్ని మాలలు మర్చిపోవద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి మాల మహానాడు జిల్లా నాయకులు నీలం నరేందర్ రాపోలు పవన్ కుమార్ మాల మహానాడు మండల కార్యదర్శి కాశమల్ల శేఖర్ వల్లమల్ల రత్నయ్య బోడ విజయ్ కుమార్ కట్ట సురేష్ బందెల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రహీమ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం మే 10 (శుభోదయం న్యూస్): సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ జన్మదిన వేడుకలను మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయడం జరిగింది.అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో జీవిత కాలం సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ వేడుకల్లో యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్,పత్రిక విలేకరి డాక్టర్ దువ్వ నవీన్ నేత తదితరులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోడి భేటీ



న్యూఢిల్లీ : పాకిస్తాన్ తో ఉద్రిక్తతలు నేపథ్యంలో మరోసారి శనివారం ప్రధాని నరేంద్ర మోడి హైలెవల్ డిఫెన్స్ మీటింగ్ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ మాజీ చీఫ్ లతో) అయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్ నాథ్, ఎన్ఎస్ఏ దోవల్ హాజరయ్యారు. త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని చర్చ కొనసాగుతోంది. శుక్రవారం ఢిల్లీలో ప్రధాని అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి పాల్గొన్నారు. సరిహద్దు లో నెలకొన్న తాజా పరిస్థితి, పాక్ విషయంలో చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అంతకుముందు త్రివిధ దళాల మాజీ అధిపతులు, ఆర్మీ, నేవీ, వాయుసేన టాప్ రిటైర్డ్ ఆఫీసర్లతోనూ మోడి భేటీ అయ్యారు. సైన్యంలో వారికి ఉన్న అపార అనుభవం ఆధారంగా తాజా పరిస్థితిని ఎదుర్కోవడంపై వారి సూచనలు, సలహాలను ప్రధాని తీసుకున్నారు.

## మిస్ వరల్డ్ పోటీలు వాయిదా వేయలేం : ఎంపీ చామల



మిస్ వరల్డ్ కాంపిటీషన్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన కామెంట్స్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈమేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతీ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయంలో ఉన్నాం కదా అని ఏదో ఒకటి మాట్లాడాలి అన్న ఆలోచన ఆమోదమన్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లను పోస్ట్ ఫోన్ చేయడం లేదా రద్దు చేయడం లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వానికి చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని.. తెలంగాణ రాష్ట్రం నేడు చాలా సేపెస్ట్ ప్లేస్ అని తెలంగాణలో పెట్టుబడులు పెట్టవచ్చని తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్లు ప్రపంచ వ్యాప్తంగా చూసే ఈవెంట్లను చేయవచ్చని తెలిపారు. ఒక 4, 5 నెలల క్రితం ఈ ప్లేస్ తెలంగాణను సెలెక్ట్ చేశారని తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టుకున్నారని అన్నారు.

## ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది



పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు.

## శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాక్ దాడులు చేస్తోంది: సోఫియా ఖురేషి



ఢిల్లీ: శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాకిస్థాన్ దాడులు చేస్తోందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాక్-భారత్ సరిహద్దుల కాల్పుల మోత మోగుతుండడంతో ఆమె మీడియాతో మాట్లాడారు. పాక్ ఆర్మీ నిరంతరంగా పశ్చిమ సరిహద్దుల్లో దాడులు చేస్తోందని, పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్‌లాంచర్లను ధ్వంసం చేశామని, పాకిస్థాన్ డ్రోన్లు, లాంగ్‌రేంజ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో దాడులు చేస్తోందని కల్నల్ వివరించారు. భారత్‌లోని 26 ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడి చేసిందని, అర్ధరాత్రి 1.40 గంటల తరువాత పాకిస్థాన్ దాడులు తీవ్రతరం చేసిందని, శ్రీనగర్, ఉధంపూర్, బటిండా, భుజ్‌లో దాడులకు పాల్పడుతోందని సోఫియా ఖురేషి పేర్కొన్నారు. పలుచోట్లు పాఠశాలలు, వాయుసేన ఆస్పత్రులపై కూడా దాడులు చేస్తోందని, శ్రీనగర్ నుంచి నలియా వరకు పాక్ భారీ దాడులకు పాల్పడుతోందని, భుజ్, బటిండాలోని ఎయిర్‌స్టేషన్లపై పాక్ దాడి చేసిందని, పంజాబ్‌లోని ఎయిర్‌బేస్‌లను పాక్ లక్ష్యంగా చేసుకుందని, పాక్ ప్రయోగించిన డ్రోన్లు టర్కీకి చెందినవిగా గుర్తించామన్నారు.

## ఎపిలో కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నాం



అమరావతి: 'కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్' కలను ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చేందుకు కొత్త విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..విజయవాడ నుంచి బెంగళూరుకు జూన్ 2 నుంచి ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమానాలు నడుస్తాయని, దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం నుంచి బెంగళూరుకు సులువుగా చేరుకోవచ్చునని, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. విమాన సర్వీసులు జూన్ 13 నుండి ప్రారంభమవుతాయని.. ఈ విమానాలు వారానికి నాలుగురోజులు నడుస్తాయని అన్నారు. యూఎఈ, ఇతర దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సముచిత నిర్ణయాలు



స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగినవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ,సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ చైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశాబ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017-2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్థాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14-15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

# పండ్లు వృథాగా పోకుండా.. ఆస్మోటిక్ డీ హైడ్రేషన్ బెస్ట్

## ఆస్మోటిక్ డీ హైడ్రేషన్ బెస్ట్

బొప్పాయి, జామ, ఉసిరి వంటి పండ్లకు మార్కెట్ డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు తెగనమ్ముకోకుండా లేదా వృథాగా పారేయకుండా వాటిని ఎండ బెట్టి నిల్వ ఉండే వివిధ ఉత్పత్తులుగా మార్చితే రైతులకు మంచి అదనపు ఆదాయం చేకూరుతుంది. ఎండబెట్టే క్రమంలో ఆస్మోటిక్ డీహైడ్రేషన్ ప్రక్రియ మేలైనదని, తద్వారా అనేక విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసు కోవచ్చని బెంగళూరులోని భారతీయ ఉద్యాన పంటల పరిశోధనా స్థానం (ఐఐహెచ్ఆర్) చెబుతోంది.



### బొప్పాయి ఫ్రూట్ బార్ తయారీ విధానం

బొప్పాయి మన దేశంలో ఒక ముఖ్యమైన పంట. అద్భుతమైన వాసన, రుచి, విటమిన్ ఎ, సిలకు ఇది పెట్టింది పేరు. బొప్పాయికి మార్కెట్‌లో గిరాకీ లేనప్పుడు దూర ప్రాంతాలకు ఖర్చులు భరించి రవాణా చేయటం కష్టం. అందువల్ల కోత అనంతర నష్టం బొప్పాయిలో చాలా ఎక్కువ. కొన్నిసార్లు చిన్న కాయలు లేదా బాగా పెద్ద కాయలను మార్కెట్‌లో అమ్మటం కష్టమవుతుంది. అటువంటప్పుడు రైతులు బొప్పాయి ఫ్రూట్ బార్ (బొప్పాయి తాండ్ర)ను తయారు చేసి అమ్ముకోవచ్చు. ఫ్రూట్ బార్‌లు పోషకవంతమైనవి. చూపులకు నచ్చుతాయి. రుచిగా ఉంటాయి. రవాణా చేయటం సులభం. ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. అయితే, బొప్పాయి గుజ్జుతో తాండ్రను తయారు చేయటం మామిడి అంత తేలిక కాదు. దీన్ని తయారు చేసే క్రమంలో పగుళ్లు వస్తాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఐఐహెచ్ఆర్ శాస్త్రవేత్తలు ఒక ప్రాసెస్‌ను కనిపెట్టారు. నీటి శాతం తగ్గించి, తాండ్రగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుంది. బొప్పాయి ఫ్రూట్ బార్ చక్కటి తాజా పండు మాదిరిగానే వాసన వస్తుంది. రూపం, రుచి కూడా బాగుంటాయి. దీన్ని చిరుతిండిగా తినొచ్చు. పిల్లలకు, పర్వతారోహకులకు, రక్షణ సిబ్బంది, సైనికులకు ఇది ఉపయోగకరం. ఈ డీహైడ్రేటెడ్ ప్రొడక్ట్‌ను చిన్న, సన్నకారు పరిశ్రమలతో పాటు మధ్యతరహా పరిశ్రమల్లోనూ తయారు చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా ప్రాసెసింగ్ యూనిట్లకు ఉపయోగపడేలా ఈ సాంకేతికతను రూపొందించినట్లు ఐఐహెచ్ఆర్ పేర్కొంది. కిలో ఫ్రూట్ బార్ తయారు చేయడానికి 7-8 కిలోల బొ?్పయి కాయలు అవసర మవుతాయి. ఇది సాధారణ పరిస్థితుల్లో ఆరు నెలలు నిల్వ ఉంటుంది.

### జామ ముక్కల వొరుగుల తయారీ టెక్నాలజీ

జామ పండ్లలో గుజ్జు ఎక్కువ నీటితో కూడి తియ్యగా ఉంటుంది కాబట్టి తాజా పండ్లు తినటమే బాగుంటుంది. జామ పండు చక్కటి సువానతో పాటు విటమిన్ సిని కలిగి ఉంటుంది. అయితే, పండు చాలా త్వరగా పాడైపోతుంది. కాబట్టి, ప్రాసెస్ చేస్తే మంచి లాభదాయకం. జెల్లీ, జ్యూస్, ఫ్రూట్ బార్ వంటి ఉత్పత్తులను జామపండుతో తయారు చేయటం మనకు తెలుసు. అయితే, ఆస్మోటిక్ డైహైడ్రేసన్ పద్ధతిలో తొలుత నీటి శాతాన్ని తగ్గిస్తే.. పూర్థిస్థాయి ప్రాసెసింగ్, ఎయిర్ డ్రయ్యింగ్ చప్పున పూర్తవుతుంది. ఈ సాంకేతికత ద్వారా తెలుపు, గులాబీ రంగు గుజ్జు ఉండే జామ పండ్ల ముక్కలను డీహై డ్రేట్ చెయ్యొచ్చు. ఆస్మో-ఎయిర్ డ్రైడ్ ఫ్రూట్స్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియ చాలా వినూత్నమైన పద్ధతి. జామ ముక్కలకు తొలుత పంచదార ?కం కలపటం ఆస్మోటిక్ డీహై డ్రేషన్‌లో తొలి దశ. ఆ తర్వాత పాక్షికంగా నీరు తగ్గిన ముక్కలను హాట్ ఎయిర్ డ్రయ్యర్ ద్వారా తేమ శాతాన్ని 15% కన్నా తక్కువ తేమ ఉండేలా తయారు చేయాలి. ఇలా తయారైన జామ ఎండు ముక్కలను చిరుతిండిగా తినొచ్చు. లేదా ఇతర డ్రైఫ్రూట్స్‌తో కలిపి తినొచ్చు. దీన్ని ఐస్‌క్రీమ్ పరిశ్రమలో, ఫ్రూట్ సలాడ్లలో, ఖీర్‌లో, కేకులు, బేకరీ ఉత్పత్తుల్లో ఉపయోగించవచ్చు. పిల్లలకు, బరువైన వస్తువులు తీసుకెళ్లలేని పర్వతారోహకులకు, సైనికులకు ఎక్కువ ఉపయోగకరం. ఈ ప్రాసెస్ చాలా సులభం. పెద్ద యంత్ర పరికరాలేమీ అక్కర్లేదు. దీన్ని చిన్నసన్నకారు ప్రాసెసర్లు, మహిళా సంఘాలు, ఇతర స్వయం ఉపాధి పొందే వర్గాల వారు ఈ పద్ధతిని ఉపయోగించుకోవచ్చు. కిలో ఆస్మో-ఎయిర్ డ్రైడ్ జామ ఒరుగులు తయారు చేయటానికి 7-8 కిలోల జామ పండ్లు కావాలి. 6 నెలల నుంచి ఏడాది వరకు నిల్వ ఉంటాయి.



### సహజ రంగుతో కూడిన వుసిరి ఒరుగులు

ఔషధ గుణాల పుట్ట అయిన ఉసిరికి ప్రపంచవ్యాప్తంగా గిరాకీ ఉంటుంది. అస్కార్బిక్ ఆసిడ్ అధిక పాళ్లలో కలిగిఉండటంతో పాటు యాంటీబయోటిక్, లాక్జేటివ్‌గా పనిచేసే గుణాలు దీనికి ఉన్నాయి. కోకుమ్ / మాంగోస్టీన్‌లో పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి జీర్ణశక్తిని, ఆకలిని పెంచుతాయి. దీని రంగును ఉసిరి ఒరుగులకు పట్టిస్తే ఆకర్షణీయంగా ఉంటాయి. ఇటు ఉసిరి, అటు మాంగోస్టీన్‌లలో ఔషధ గుణాలు ఎక్కువే గానీ అవి త్వరగా పాడైపోతాయి. వీటిని నేరుగా పండ్లను తినటం కష్టం. ప్రాసెస్ చేయాల్సిందే. కోకుమ్ జ్యూస్‌ను తీసి వుసిరి తొనలకు కలిపితే.. వుసిరి ఒరుగులకు మంచి ఎరుపు రంగుతోపాటు సువాసన వస్తాయి. ఆస్మోటిక్ పద్ధతిలో ఎండబెట్టిన వుసిరి తక్కువ అసిడిక్‌గా ఉంటాయి. రుచి బాగుంటుంది. ఎర్రటి ఈ ఒరుగులను విడిగా చిరుతిండిగా తినొచ్చు లేదా ఇతర డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తినొచ్చు. పిల్లలకు, పర్వతారోహకులకు, సైనికులకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కోకుమ్ రంగు కలిపిన ఉత్పత్తులు మార్కెట్‌లో లేవు. చిన్న తరహా ప్రాసెసింగ్ సదుపాయాలున్న వారు వీటిని తయారు చేసుకోవచ్చు. ఆస్మోటిక్ పద్ధతిలో ఎండబెట్టిన ఉసిరి ఉత్పత్తులు తాజా పండ్ల మాదిరిగానే ఉంటాయి. 4-5 కిలోల ఉసిరి పండ్లు, 2 కిలోల కోకుమ్ పండ్లు కలిపి తయారు చేస్తే ఓస్మో-ఎయిర్ డ్రైడ్ స్లైసెస్ తయారవుతాయి. జాగ్రత్తగా నిల్వ చేస్తే ఒక ఏడాది పాటు నిల్వ ఉంటాయి.

# అవకాడో: పోషకాల పండు.. లాభాలు మెండు



విదేశీ పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా ఆలవాలంగా మారింది. ఇప్పటికే ఏజెన్సీ పాంతంలో స్ట్రాబెర్రీ, లిచీ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు మంచి ఫలితాలను ఇస్తుండగా తాజాగా ఈ కోవలోకి అవకాడో వచ్చి చేరింది. కాఫీ చెట్లకు నీడ కోసం పెంచుతున్న ఈ చెట్లు పోషక విలువలతో ఉన్న పళ్లను కూడా ఇస్తున్నాయి. గిరిజన ప్రాంతానికి మేలైన, అనువైన రకాలను గుర్తించడానికి చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు నిరంతరం ప్రయోగాలు చేస్తుంటారు. ఏజెన్సీలో లాభదాయకమైన పంటలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో గతంలో యాపిల్, డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెర్రీ, లిచీ వంటి మొక్కలను ప్రభుత్వం సరాఫరా చేసింది. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో గిరిజన రైతులు వాటిని పండించి మంచి ఫలితాలను పొందుతున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి అవకాడో వచ్చి చేరింది. నిజానికి రెండు దశాబ్దాల క్రితమే కేంద్ర కాఫీ బోర్డు అధికారులు కాఫీ మొక్కలకు నీడ కోసమని అవకాడో మొక్కలను మండలంలో గొందిపాకలు పంచాయతీలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ మొక్కలపై రైతులకు అవగాహన లేకపోయినా కాఫీ చెట్లకు నీడనిస్తాయనే ఉద్దేశంతో పెంపకం సాగించారు. ఈ మొక్కలు పెరిగి క్రమేపీ పండ్ల దశకు చేరుకున్నాయి. అయితే ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో విలువ తెలియక వాటిని రైతులు వృథాగా వదిలేశారు. కొన్నేళ్ల క్రితం ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గ్రామానికి వచ్చి ఈ అవకాడో పండ్లను చూసి దాని విశిష్టత, ఆ పండ్లకు మార్కెట్‌లో ఉన్న విలువను రైతులకు వివరించారు. దాంతో రైతులు నాటి నుంచి మార్కెట్‌లో ఈ అవకాడో పండ్ల అమ్మకాన్ని ప్రారంభించారు. దాంతో వ్యాపారస్తులు సైతం గ్రామాలకు వచ్చి రైతుల నుంచి ఈ పండ్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో ఆరు దేశ, విదేశీ రకాలను దిగు మతి చేసుకొని ఎకరం విస్తీర్ణంలో ప్రయోగాత్మకంగా సాగు చేపట్టారు.

### ప్రత్యేక శ్రద్ధతో గిరి రైతుల సాగు

చింతపల్లి మండలంలో గొందిపాకలు, చిక్కుడుబట్టి, చినబరడల, పెదబరడ మొదలైన గ్రామాల్లో రైతులకు ఐటీడీఏ గతంలో వివిధ రకాల పండ్ల మొక్కలతోపాటు అవకాడో మొక్కలను పంపిణీ చేసింది. రైతులు ఈ మొక్కలను తమ పొలాల్లో వేసి పెంచుతున్నారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దవై దిగుబడులను ఇస్తున్నాయి. ఈ అవకాడో పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది.

### ఔషధ గుణాలు, పోషకాలు అధికం

అవకాడో పండు ఇతర పండ్ల మాదిరిగా కాకుండా అత్యధిక పోషకాలు, ఔషధ గుణాలు కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు, పోషకాల నిపుణులు గుర్తించారు. ప్రధానంగా ఈ పండు క్యాన్సర్ కారకాలను నిరోధించడంతోపాటు కంటి చూపు, మధుమేహం, స్థూలకాయం తగ్గుదలకు, సంతానోత్పత్తికి, జీవక్రియ మెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు.

### చింతపల్లిలో కొత్త రకాలపై పరిశోధనలు

అవకాడో పండ్లకు దేశీయంగానే కాకుండా విదేశాల్లోను మంచి గిరాకీ ఉంది. దీనిని గుర్తించి చింతపల్లి ఉద్యానవన పరిశోధన స్థానంలో గత ఏడాది టికేడి-1, హెూస్ మొక్కల సాగు చేపట్టగా ఈ ఏడాది కొత్తగా పింకిర్టన్, ఫ్యూర్ట్, రీడ్ వంటి కొత్త రకాలను ఇక్కడికి తీసుకువచ్చి పరిశోధనలు జరుపుతున్నాం. గిరిజన రైతాంగం పండించి ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముతున్న అవకాడోకు శాస్త్రీయ నామం లేదు. దాంతో పంటకు మంచి గిట్టుబాటు ధర లభించడంలేదు. ప్రస్తుతం మా క్షేత్రంలో గత ఏడాది మూడు వెరైటీలు, ఈ ఏడాది 3 రకాలపై పరిశోధనలు జరుపుతున్నాం. ఈ కొత్త రకాలను శాస్త్రీయ నామంతో మార్కెట్‌లో ప్రవేశపెట్టవచ్చు. దీంతో మంచి ధర వస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ, మిరియాలు పంటల వలే ఈ అవకాడో పంటను విస్తరించడానికి మేలైన రకాల కోసం ప్రయోగాలు చేపడుతున్నాం.

## ఈసారి దేశంలో ముందుగానే వర్షాలు : ఐఎండి



న్యూఢిల్లీ : ఈసారి దేశంలో వర్షాకాలం ముందే రానుంది. మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ వెల్లడించింది. ఒకవేళ అధికారులు అంచనా వేసినట్లు ముందుగానే రుతుపవనాలు కేరళను చేరితే, అప్పుడు 2009 తర్వాత ఈ ఏడాది తొలిసారి వర్షాకాలం ముందుగా వచ్చినట్లవుతుందని ఐఎండి వెల్లడించింది. 2009 సంవత్సరంలో మే 23వ తేదీన నైరుతీ కేరళను తాకినట్లు ఐఎండీ డేటా తెలుపుతుంది. సాధారణంగా జూన్ ఒకటో తేదీ సమయానికి కేరళలోకి నైరుతీ రుతుపవనాలు ప్రవేశిస్తాయి. ఈ రుతుపవనాల వల్లే దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత జూలై 8వ తేదీలోగా దేశవ్యాప్తంగా ఆ రుతుపవనాలు విస్తరిస్తాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఆగ్నేయ దిశ నుంచి తిరోగమనం అవుతాయి. అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తిగా ఆ రుతుపవనాలు వెళ్లిపోతాయి. 2025 వర్షాకాలంలో.. సాధారణం కన్నా అధికంగానే వర్షం కురుస్తుందని ఏప్రిల్‌లో ఐఎండీ వివరించిన సంగతి విదితమే. ఎల్ నినో పరిస్థితులు ఉండబోవని ఐఎండీ పేర్కొన్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఈసారి నాలుగు నెలల్లో వర్షపాతం సాధారణ స్థాయి కన్నా ఎక్కువే ఉంటుందని ఎర్త్ సైన్సెస్ శాఖ కార్యదర్శి ఎం రవిచంద్రన్ తెలిపారు. ఈసారి వర్షాకాలం ముందే రానున్నదని, మే 27వ తేదీన నైరుతీ రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారతీయ వాతావరణ శాఖ తెలిపింది.

## జగన్ జడ్ ప్లస్ భద్రత కేసులో కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

**కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం**

**వేసవి సెలవుల తర్వాత విచారణ**



అమరావతి : సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌జితో కూడిన జెడ్ ప్లస్ భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులివ్వాలంటూ మాజీ సిఎం వైఎస్ జగన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రతివాదులైన కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) డైరెక్టర్, సిఆర్‌పిఎఫ్ డిజి, నేషనల్ సెక్యూర్టీ గార్డ్ (ఎన్‌ఎసి) డిజి, రాష్ట్ర హెూంశాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణ వేసవి సెలవుల తర్వాత జరుపుతామని జస్టిస్ ఎస్ సుబ్బారెడ్డి ప్రకటించారు. జగన తరపున న్యాయవాది వై నాగిరెడ్డి వాదిస్తూ, పిటిషనర్‌కు భద్రత కల్పన విషయంలో రాష్ట్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం లేనందున సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌జీ భద్రత కల్పించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు గతంలోనే పిటిషనర్ కేంద్ర హెూంశాఖకు వినతిపత్రం ఇచ్చారని చెప్పారు. జగన్‌కు ప్రాణహాని ఉందని, రాష్ట్రంలో ఇటీవల జగన్ చేసిన పర్యటనల సమయంలో జరిగిన ఘటనల ను పరిశీలిస్తే ప్రమాదం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి పొన్నారావు ప్రతివాదన చేస్తూ, కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరారు. రాష్ట్రం తరపున ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ, జగన్ ఇదే తరహా వ్యాజ్యాన్ని గతంలోనే దాఖలు చేశారని గుర్తు చేశారు. వాదనల తర్వాత హైకోర్టు, ప్రతివాదులకు నోటీసులిచ్చి విచారణను వాయిదా వేసింది.

## శ్రీనగర్, చండీగఢ్‌లలో భారీ పేలుళ్లు



శ్రీనగర్ : భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రతరమవుతున్న వేళ అమృత్‌సర్, పఠాన్‌కోట్, శ్రీనగర్, చండగఢ్, జమ్మూ, పూంఛ్‌లలోని ప్రజలు అరచేత ప్రాణాలు పట్టుకొని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్, చండీగఢ్‌పై పాకిస్తాన్ మరోసారి దాడులకు తెగబడింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. శుక్రవారం రాత్రి నుంచి శ్రీనగర్ విమానాశ్రయం సహా అనేక ప్రాంతాలపై పాకిస్థాన్ వరుస కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత సైన్యం విజయవంతంగా అడ్డుకుంది. అయితే, విమానాశ్రయం సహా కీలకమైన స్థావరాల సమీపంలో పేలుడు జరిగినట్లు శబ్దాలు వచ్చాయని అధికారులు తెలిపారు. పేలుడు శబ్దాలు వినిపించిన వెంటనే నగరంలో సైరన్లు మోగాయని తెలిపారు. లోయలోని చాలా ప్రాంతాల్లో బ్లాక్‌అవుట్ అమలులో ఉందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి గుజరాత్‌లోని భుజ్ వరకూ, అంతర్జాతీయ సరిహద్దుతో పాటు పాకిస్తాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి 26 ప్రదేశాల్లో డ్రోన్లు కనిపించాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. " భారత సాయుధ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. ఇలాంటి గగతనతల దాడులన్నింటినీ ట్రాక్ చేస్తూ, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలతో నిర్వీర్యం చేస్తున్నాయి " అని ఆర్మీ పేర్కొంది.ు

## 'శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి'



చైనా : " శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి " అని చైనా మరోసారి పిలుపునిచ్చింది. భారత్ – పాక్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో. ఇరుదేశాల మధ్య మధ్యవర్తిత్వం కోసం అంతర్జాతీయంగా పలు దేశాలు ముందుకొస్తున్నాయి. ఈ క్రమంలో గత శుక్రవారం చైనా స్పందిస్తూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. మరోసారి చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. " భారత్– పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకుఅవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం"అని బీజింగ్ పేర్కొంది.

# భారత్–పాక్ ఘర్షణలో జోక్యం చేసుకోబోమని స్పష్టీకరణ

**పాక్ చెయ్యి వదిలేసిన అమెరికా**

**గతంలో ఘర్షణ జరిగిన ప్రతిసారీ**

**పాక్‌కు అమెరికా వత్తాసు**

**ఈసారి పాక్ బుద్ధి తెలిసి దూరం**

**పెట్టిన ట్రంప్ యంత్రాంగం**

**విస్పష్టమైన ప్రకటన చేసిన**

**ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్**

**దిక్కు తోచని స్థితిలో దాయాది దేశం..**



గిల్లి కయ్యం పెట్టుకోవటం.. గట్టిగా నాలుగు దెబ్బలు తగిలేసరికి అమెరికా కాళ్లపై పడి కాపాడాలని వేడుకోవటం.. ఆ దేశం వెంటనే రంగంలోకి దిగి భారత్‌కు నచ్చజెప్పి వెనక్కు తగ్గేలా చేయటం.. 1971 నుంచీ పాకిస్తాన్ తీరు ఇదే. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. పాకిస్తాన్ దుష్టబుద్ధి అమెరికా పాలకులకు కూడా తెలిసి వచ్చింది. పొరుగుదేశంతో నువ్వు గొడవ పెట్టుకుంటే నిన్ను నేనెందుకు కాపాడాలని అమెరికా నిలదీస్తోంది. 'భారత్%-%పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు'అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో దాయాది దేశానికి దిక్కు తోచటం లేదు.

### కాపాడుతూ వచ్చిన అమెరికా

1971 యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 2001లో ఘర్షణ, 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ వైమానిక దాడులు.. ఇలా భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న ప్రతిసారీ పాకిస్తాన్ పాలకులు రాత్రికి రాత్రి అమెరికాలో వాలిపోయి కాపాడాలని ఆ దేశ పెద్దలకు మొరపెట్టుకున్నారు. నాడు పాకిస్తాన్ పక్షపాతిగా ఉన్న అమెరికా అడిగిందే తడవుగా రంగంలోకి దిగి భారత్‌తో చర్చలు జరిపి శాంతించేలా చేసేది. 1971 యుద్ధ సమయంలో పాక్‌కు మద్దతుగా ఏకంగా అణ్వాయుధాలు గల విమాన వాహక నౌక యూఎస్‌ఎస్‌ఆర్ ఎంటర్‌ప్రైజ్ నాయకత్వంలో 7వ ఫ్లీట్‌ను బంగాళాఖాతంలో మోహరించింది. 1999లో జమ్మూకశ్మీర్‌లోని కార్గిల్‌ను ఉగ్రమూకల ముసుగులో పాక్ సైన్యం ఆక్రమించింది. ఆలస్యంగా గుర్తించిన భారత సైన్యం.. భీకర దాడులతో వారిని తరిమికొట్టింది. అంతటితో వదలకూడదని పాక్‌పై సైనిక చర్యకు ప్రణాళిక వేసింది. భారీగా యుద్ధ ట్యాంకులు, ఆయుధాలను సరిహద్దులకు తరలించింది. తన గూఢచారి ఉపగ్రహాల ద్వారా ఈ విషయాన్ని అమెరికా పసిగట్టి పాక్‌కు ఉప్పందించింది. దీంతో భయపడిన నాటి పాక్ ప్రధాని నవాజ్‌షరీఫ్.. అమెరికాకు పరుగు పెట్టి అప్పటి అగ్రరాజ్య అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో సమావేశమయ్యాడు. మొదట కార్గిల్‌ను తాము ఆక్రమించలేదని బుకాయించిన నవాజ్‌షరీఫ్.. క్లింటన్‌తో సమావేశం తర్వాత 1999, జూలై 12న కార్గిల్ నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు ప్రకటించటం గమనార్హం. 2001లో పాక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటుపై దాడి చేయటంతో రెండు దేశాలు మరోసారి యుద్ధం ముందు నిలిచాయి. ఆ సమయంలో కూడా పాక్‌ను కాపాడేందుకు అమెరికా జోక్యం చేసుకుంది. తన రాయబారిని ఢిల్లీకి పంపి భారత్‌ను శాంతింపజేసింది. ఇలా దౌత్యంతోపాటు ఎప్పటికప్పుడు ఆయుధాలు, అత్యాధునిక యుద్ధ విమానాలు కూడా సరఫరా చేస్తూ పాకిస్తాన్‌ను అగ్రరాజ్యం కాపాడుతూ వచ్చింది. ఎఫ్–16 సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను కూడా పాక్‌కు అందించింది.

### కాలం మారింది.. కథ అడ్డం తిరిగింది

చాలాకాలంపాటు ఆత్మరక్షణ విధానాన్నే అవలంబించిన భారత్.. కొంతకాలంగా దూకుడుగా వెళ్తోంది. అంతర్జాతీయ సమాజంలో పేరుప్రతిష్టలు పెంచుకోవటంతోపాటు తెలివైన దౌత్య విధానాలతో కొత్త మిత్రులను సంపాదిస్తోంది. ఈ క్రమంలో భారత్ పట్ల అమెరికా వైఖరిలోనూ స్పష్టమైన మార్పు వచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. జేడీ వాన్స్ ప్రకటనే అందుకు ఉదాహరణ అని పేర్కొంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణపై ఇటీవల ఆయన ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో స్పష్టమైన ప్రకటన చేశారు. 'చూడండి.. ఆయుధాలు వదిలేయాలని భారత్‌కుగానీ, పాకిస్తాన్‌కు గానీ మేము చెప్పలేము. ఈ ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కూడా కాదు. దౌత్య మార్గాల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని మేము మొదటి నుంచీ చెబుతున్నాం. ఈ ఘర్షణ తీవ్రస్థాయి యుద్ధంగా, అణు యుద్ధంగా మారబోదనే నమ్ముతున్నాం'అని వాన్స్ పేర్కొన్నారు. వాన్స్ ప్రకటనతో దిక్కుతోచని స్థితిలో పడిన పాక్‌పై.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు మద్దతుదారైన నిక్కీ హేలీ మరో బాంబు వేశారు. పహల్గాంలో సామాన్యులను చంపిన ఉగ్రవాదులను శిక్షించే హక్కు, అధికారం భారత్‌కు ఉన్నాయని ఆమె ఎక్స్ వేదికగా స్పష్టంచేశారు. బాధితురాలిగా నటించొద్దని పాక్‌కు చురకలంటించారు.

## రియల్‌టైమ్ నిఘా పెట్టడంలో దిట్ట

**తుర్కియే సోంగర్లు**

**పాకిస్తాన్ దాడులు వీటితోనే..**

**ప్రమాదకర డ్రోన్లుగా గుర్తింపు**

**మెషీన్‌గన్స్, క్షిపణులు**

**ప్రయోగించగల సత్తా**



భారత త్రివిధ దళాల ముప్పేట దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్తాన్.. కొత్త కుయుక్తులతో యుద్ధానికి దిగుతోంది. సంప్రదాయ ఆయుధాలకు బదులుగా అత్యాధునిక డ్రోన్లతో భారత్‌పై దాడులు చేసేందుకు ప్రయత్నిస్తోంది. వీటిలో పాక్ మిత్రదేశం తుర్కియే తయారుచేసిన అత్యంత ప్రమాదకరమైన అసిస్‌గార్డ్ సోంగర్ సాయుధ యూఏవీలు ఉండటం కాస్త కలవరపెడుతోంది. ఎందుకంటే ఆధునిక యుద్ధ పద్ధతుల్లో సోంగర్ డ్రోన్లు సమర్థవంతమైనవిగా నిరూపించుకున్నాయి. వీటిని బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చు. గురువారం రాత్రి భారత్‌లోని 36 మిలిటరీ, పౌర లక్ష్యాలపై సోంగర్ డ్రోన్లతోనే పాక్ దాడిచేసినట్లు మన రక్షణ శాఖ ప్రకటించింది. వాటిని సమర్థంగా కూల్చేసినట్లు శుక్రవారం మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషీ తెలిపారు. సోంగర్ డ్రోన్లను సమర్థంగా అడ్డుకోగల గగనతల రక్షణ వ్యవస్థలు మనకు ఉన్నప్పటికీ.. వాటిని తక్కువగా అంచనా వేయకూడదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

### సోంగర్ డ్రోన్ల ప్రత్యేకతలు ఇవీ..

సోంగర్ డ్రోన్లను తుర్కియేలోని అంకారా కేంద్రంగా పనిచేస్తున్న అసిస్‌గార్డ్ సంస్థ తయారుచేసింది. వీటిని 2019 నుంచి వినియోగిస్తున్నారు. ఈ డ్రోన్లు స్వయంచాలితంగా ప్రయాణించి లక్ష్యాలపై దాడులు చేసి తిరిగి గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌కు చేరుకోగలవు. రిమోట్ కంట్రోల్‌తో కూడా నియంత్రించవచ్చు. ఆధునిక యుద్ధ తంత్రంలో ఇవి కీలకంగా పనిచేయగలవు. సరిహద్దులు దాటి దాడులు చేయటంలో వీటికి మంచి రికార్డు ఉంది.

### ప్రమాదకర సాయుధ డ్రోన్

సోంగర్ డ్రోన్‌కు ఒక అత్యాధునిక ఆటోమేటిక్ మెషీన్ గన్ అమర్చబడి ఉంటుంది. చిన్నపాటి క్షిపణులను కూడా ఇది ప్రయోగించగలదు. 81 ఎంఎం మోర్టార్ రౌండ్స్‌ను పేల్చగలదు. వ్యక్తులు, వాహనాలు, ఎంపికచేసిన చిన్నపాటి లక్ష్యాలపై సమర్థంగా దాడి చేయగలదు.

### ఫ్లైట్ పెర్ఫార్మెన్స్

సోంగర్ డ్రోన్లు 45 కిలోల బరువును మోసుకెళ్లగలవు. పేలోడ్ లేకుండా ఏకబిగిన 25 నుంచి 30 నిమిషాల వరకు గగనతలంలో ఎగరగలవు. గ్రౌండ్ కంట్రోల్ స్టేషననుంచి 3–5 కిలోమీటర్ల దూరం వరకు ఇవి దాడులు చేయగలవు. సముద్రమట్టం నుంచి 2,800 మీటర్లు, భూ మట్టం నుంచి 400 మీటర్ల ఎత్తువరకు ఇవి ఎగరగలవు.

### రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్

లక్ష్యాలపై నిఘా పెట్టడంలో కూడా సోంగర్ డ్రోన్లది అందెవేసిన చెయ్యి. ఇవి గగనతలంలో ఎగురుతూ గ్రౌండ్ స్టేషన్‌కు రియల్‌టైమ్ (ప్రత్యక్షంగా)లో వీడియోలు, చిత్రాలను పంపగలవు. దాడుల తర్వాత జరిగిన నష్టాన్ని కూడా విశ్లేషించి వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు పంపుతాయి. రాత్రి–పగలు అన్న తేడా లేకుండా ఎలాంటి వాతావరణంలో అయినా ఈ డ్రోన్లు నిఘా పెట్టగలవు. రాత్రిపూట వీడియోలు, చిత్రాలు తీసేందుకు వీటిలో ఇన్‌ఫ్రారెడ్ కెమెరాలు ఉంటాయి.

### స్వయంచాలితం

ఈ డ్రోన్లను గ్రౌండ్ స్టేషన్ నుంచి రిమోట్ కంట్రోల్‌తో నియంత్రించవచ్చు. అవసరమైతే వాటికవే స్వయంగా ఎగురుతూ నిర్దేశిత లక్ష్యాలపై దాడులు చేయగలవు. గ్రౌండ్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయినా వాటికవే తిరిగి స్టేషన్‌ను వెతుక్కుంటూ తిరిగి రాగలవు. బ్యాటరీలో చార్జింగ్ తగ్గిపోయినా వెంటనే గ్రౌండ్ స్టేషన్‌కు వచ్చేస్తాయి. దీంతో వీటిని నియంత్రించేవారికి పని సులువు అవుతుంది.

### గుంపుగా దాడిచేయగల సామర్థ్యం

సోంగర్ డ్రోన్లు ఒక్కొక్కటిగా నిర్దేశించిన లక్ష్యాలతోపాటు దాడులు చేయటంతోపాటు గుంపులుగా కూడా వెళ్లి దాడులు చేయగలవు. పదుల సంఖ్యలో ఒకేసారి ఆకాశంలోకి ఎగిరినప్పుడు స్వయంగా సమన్వయం చేసుకుంటూ లక్ష్యంపై నలు దిక్కుల నుంచి దాడి చేస్తాయి. శత్రువు రక్షణ వ్యవస్థను గందరగోళపర్చి సమర్థంగా దాడులు చేయగల సత్తా వీటికి ఉంది. గురువారం భారత్‌లోని పలు లక్ష్యాలపై ఇలాగే దాడులు చేసినట్లు గుర్తించారు.

## భారతీయుల రూటే.. సపరేటు

**పెరుగుతున్న**

**నాయకత్వ లక్షణాలు**

**కష్టపడితేనే.. కలదు సుఖం**

**అని నమ్ముతున్న ప్రజలు**

**ఆమ్రోప్ పరిశోధనా సంస్థ**

**అధ్యయనంలో వెల్లడి**

అమరావతి : ఋగ్వేదంలోనే యోగా గురించి ప్రస్తావించాం. సింధు లోయ నాగరికతలోనే టాయిలెట్లను వినియోగించాం. గూస్బెర్రీ వంటి మొక్కల సారాన్ని వినియోగించి షాంపూలు తయారు చేశాం.. 'సున్నా'కు విలువ కనిపెట్టి ప్రపంచానికి అందించాం. ఇలా విశ్వజగతికి భారతీయులు ఆది నుంచి నాయకులుగానే పరిచయమయ్యారు. నేటికీ అదే విధంగా ఉండేందుకు, గ్లోబల్ లీడర్లుగా పిలిపించుకునేందుకు భారతీయులు ఇష్టపడుతున్నారు. అందుకోసమే కష్టాన్నీ సంతోషంగా స్వీకరిస్తున్నారు. ప్రపంచ ప్రముఖ కార్యనిర్వాహక పరిశోధన సంస్థ అయిన అమ్రోప్ నిర్వహించిన అధ్యయనంలో భారత్ ప్రజల తాజా మనోగతం ఆవిష్కృతమైంది. గ్లోబల్ సౌత్ దేశాలైన భారత్, చైనా, బ్రెజిల్‌తోపాటు పాశ్చాత్య దేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, పోలాండ్‌లో పని వైఖరిపై అమ్రోప్ తాజాగా అధ్యయనం జరిపింది.కష్టించి పనిచేయడం వల్లనే గుర్తింపు లభిస్తుందని, జీవితం సంతృప్తికరంగా ఉంటుందని, ఆశయం నెరవేరుతుందని భారతీయులు నమ్ముతున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. ఈ సర్వేలో 20 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల బ్యాచిలర్ డిగ్రీ, అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్న 8 వేల మంది నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి దేశం నుంచి వెయ్యి మంది సర్వేలో పాల్గొన్నారు.



**అధ్యయనంలోని ముఖ్యాంశాలు:**

**భారతీయుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతున్నాయి. 92 శాతం మంది పని చేయడంలోనే సంతోషం ఉందని అంటున్నారు. 73% మంది మంచి ఉద్యోగం, జీవితం ఉండాలని కోరుకుంటున్నారు. '75% మంది కష్టపడి పనిచేయడం సాధారణంగా మనిషి ధర్మమని నమ్ముతున్నారు. 42% మంది వారానికి 40 గంటలకు మించి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది ఫ్రాన్స్‌లో 16 శాతంగా ఉంది. 76 శాతం మంది భారతీయ నిపుణులు ఒక కంపెనీని నడిపించాలని లేదా తామే సొంతంగా ఒక సంస్థను నిర్వహించాలని కోరుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారు 36% కాగా, అమెరికాలో 49% మంది ఉన్నారు. తామేంటో నిరూపించుకునేలా పనిచేయాలని 73% మంది భారతీయులు అనుకుంటున్నారు. జర్మనీలో ఇలాంటి వారి సంఖ్య 41 శాతం మాత్రమే ఉంది. మన దేశంలో 84 శాతం మందికి చదువు, వ్యాపారం, ఉద్యోగం వంటి మంచి కెరీర్ ముఖ్యంగా భావిస్తున్నారు. 'పాశ్చాత్య దేశాల్లో మాత్రం 62% మంది తాము కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తామని పేర్కొనడం గమనార్హం. ' రాజకీయ నాయకుడిగా ఉండేందుకు మాత్రం ప్రపంచ వ్యాప్తంగా 40 శాతం మంది ఇష్టపడటం లేదు.**